జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం, ఏప్రిల్ 22, 2024 పేజీలు : 06

# సైబర్‌తో తస్మాత్ జాగ్రత్త!

- సామాజిక మధ్యమాల్లో సైబర్ నేరగాళ్ల ఎర
- ఓటీపీలు చెప్పారో.. ఖాతా ఖాళీ
- అత్యాశతో మోసపోతున్న సైబర్ బాధితులు
- అప్రమత్తతగా ఉంటే సైబర్ నేరాలకు చెక్




వేములవాడ, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి):- రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలతో అమాయకపు ప్రజలు లబో దిబో మంటున్నారు. అత్యాశలకు పోయి ఉన్న డబ్బులు కాస్తా వృధా చేసుకుంటున్నారు. లక్షల్లో లాటరీ తగిలింది. తవ్వకాల్లో బంగారునాణేలు దొరికాయి. అమ్మేందుకు మీ సాయం కావాలి. అనుకోకుండా ఒక నంబర్ తేడాతో మీకు ఓటీపీ వచ్చింది. ఈ లింక్ను క్లిక్ చేస్తే లక్షలు మీ సొంతం పెన్సిలా ప్యాకింగ్ చెస్తే వేల జీతం వస్తుంది. షేర్ చేయండి డబ్బులు పొందండి. వస్తువులపై భారీ ఆఫర్లు ఇలాంటి ప్రకటనలు, ఫోన్లు చేయడం నిత్యం నర్వ సాధారణంగా మారాయి పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. అత్యాశ చూపి సైబర్ వల విసురుతున్నారు. లోన్ యాప్లుఆన్లైన్ లాటరీగేమింగ్ ఆప్లు, డేటింగ్ ఆప్లు, బెట్టింగ్ ఆప్ లో యువత పెద్ద ఎత్తున మోసపోతున్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలకు అమాయకులు ఎందరో డబ్బులు పోగొట్టుకుంటున్నారు. ఎందరో బాధితులు కానీ కొందరే బయటపడుతున్నారు. మరి కొందరు మోస పోయినా కూడా పరువు పోతుందనే

మిగతా 2లో..



# ప్రభుత్వానికి గీత కార్మికులను ఆదుకోవాలనే సోయి లేదా

- ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమి కొని గీత వనాలు పెంచుతామనే హామీ ఏమైంది?
- తాటి వనాల వద్ద డ్రంకన్ డ్రైవ్ పెట్టి గీతన్నల పొట్టకొడతారా?
- జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరెందుకు పెట్టడం లేదు?
- తాడూరులో కాలిపోయిన తాటి చెట్ల పరిశీలన
- ఎంపీ బండి సంజయ్.

సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికులు కష్టాలున్నారని, వారిని ఆదుకోవాలని సోయి కూడా ప్రభుత్వానికి లేకుండా పోయిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమి కొని ఈత మొక్కలను పెంచుతామని, ఈత మొక్కల పెంపకానికి, బిందు సేద్యానికి 90 శాతం సబ్సిడీ ఇస్తామని

మిగతా 2లో..

# హామీలు నిలబెట్టుకొని బీజేపీని గద్దె దించాలి

- రాముడు ఫోటోలతో బీజేపీ రాజకీయం
- కేంద్ర నిధులతో బండి సంజయ్ ఏమిచేశాడో ప్రజలకు చెప్పాలి
- ఎంపీగా పొన్నం ప్రభాకర్ కరీంనగర్ కు ఎన్నో తెచ్చారు
- పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా పాతాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

7లో..



# బండి సంజయ్ ఎంపీగా ఉండి బడి తేలేదు గుడి తేలేదు

- బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్
- కరీంనగర్ ఎంపీగా వినోద్ కుమార్ గెలిస్తే
- డబుల్ ఇంజన్ లా పని చేస్తాం
- రాష్ట్రం లో తాను ఎమ్మెల్యేగా కేంద్రం లో
- వినోద్ కుమార్ ఎంపిగా కొట్లాడి నిధులు తెస్తాం
- తెలంగాణసమస్య లపై పార్లమెంటులో
- ప్రశ్నించే గొంతు ఉండాలి
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- కొత్తపల్లి బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం
- హాజరైన ఎమ్మెల్యే గంగులబిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్
- బిఆర్ఎస్ గెలుపుకోసం తీసుకోవల్సిన చర్యల పై దిశానిర్దేశం

2లో..





## కొండగట్టు లో ఏర్పాట్లను పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్ దివాకర్

మల్యాల, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు అంజన్న సన్నిధిలో 23వ తేదీ మంగళవారం శ్రీ హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం అడిషనల్ కలెక్టర్ దివాకర్ పర్యవేక్షించారు.వేసవి దృష్ట్యా ఆలయ పరిసరాలు కాళ్లు కాలకుండా కాయర్ మ్యాట్స్,కంట్రోల్ రూమ్,క్యూలైన్లు, కోనేరు,చలివేంద్రాలు,మాలవిరమణ,కళ్యాణ కట్ట సానిటైజేషన్,చలువ పందిళ్ల ఏర్పాటు,ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు,ప్రసాద కౌంటర్,పార్కింగ్ సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత ఈవో చంద్రశేఖర్ మరియు సంబంధిత అధికారులతో కలిసి అడిషనల్ కలెక్టర్ దివాకర్ పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.చిన్న హనుమాన్ జయంతి రాష్ట్రం నలు మూలల నుంచి దీక్ష స్వాములు మరియు భక్తులు వేల సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి వస్తారు కాబట్టి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ వేద పండితులు అర్చకులు అధికారులు అడిషనల్ కలెక్టర్ దివాకర్ కు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆలయము ఈవో చంద్రశేఖర్,పంచాయతీ అధికారి దేవరాజ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అమెరికాలో మృతిచెందిన నివేష్ కుటుంబ సభ్యులకు పరామర్శ

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్**



జమ్మికుంట, ఏప్రిల్21( ప్రజా జ్యోతి): అమెరికా లో జరిగిన ఒక కారు ప్రమాదంలో హుజురాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యుడు ముక్కా కృష్ణమూర్తి మనవడు, డాక్టర్ నవీన్ –స్వాతి కుమారుడు ముక్కా నివేష్ 20 సంవత్సరాల విద్యార్థి అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో జరిగిన కారు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలుసుకున్న ప్రణవ్ వెంటనే కృష్ణమూర్తి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సైబర్‌తో తస్మాత్ జాగ్రత్త!

మొదటిపేజీ తరువాయి..

భావనతో కేసులు పెట్టడం లేదు. బయట ఎవరితోను తమ బాధలు వంచుకోకుండా ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి.

**జిల్లాలో నమోదవుతున్న సైబర్ కేసులు..**

రాజన్న సిరిసిల్ల జిల్లా గత వారం రోజుల నుంచి వలు సైబర్ నేరాలు నమోదయ్యాయి. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరికి ఐపీఎల్ టికెట్లు విక్రయిస్తామంటూ ఇన్స్టాగ్రామ్లో వచ్చిన మెసేజ్ ను క్లిక్ చేయగా వచ్చిన స్కానర్కు రూ.32 వేలు వంపించాడుటికెట్లు రాకపోవడంతో మోసపోయినట్లు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. మరొకరికిపార్టైమ్ జాబ్ ఇస్తామని ఆన్లైన్ ద్వారా డబ్బులు సంపా దించుకోవచ్చని టెలిగ్రామ్ గ్రూప్లో జాయిన్ తొలుత కొన్ని డబ్బులు పంపించి నమ్మించారు. తర్వాత టాస్కులు ఉంటాయని రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి మోసపోయారు. వేములవాడకు చెందిన ఒకరికి ఓఎస్ఎక్స్లో సోఫా కొనేందుకు ప్రయత్నించగా, గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి హోల్ సేల్ డీలర్ గా పరిచయం చేసుకుని భాదితుడికి స్కానర్ పంపించగా రూ.99వేలు కోల్పోయాడు. బాధితుడు సైబర్ క్రైమ్లో ఫిర్యాదు చేశారు. వేములవాడకు చెందిన ఓ హోటల్ యజమానికి క్రెడిట్ కార్డు అప్డేట్ చేస్తామంటూ ఫోన్ చేయగా ఓటీపీ చెప్పడంతో రూ.1.80 లక్షలు ఖాళీ అయినట్లు మెస్సెజ్ రావడంతో ఖంగుతిని పోలీసులను సంప్రదించారు.గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరికి ఫేస్ బుక్ ఈ కామర్స్ నుంచి గిఫ్ట్ ఓచర్ వచ్చిందంటూ వచ్చిన లింక్ క్లిక్ చేశారుయూపీఐపిన్ అడగటంతో డబ్బులు వస్తాయేమోనని పిన్ ఎంటర్ చేయడంతో రూ.5 వేలు నష్టపోయాడు. వేములవాడ గ్రామీణ మండలంలోని ఓ యువకుడికి గుర్తు తెలియని అమ్మాయి నగ్నంగా కాల్ చేసి మాటల్లో పెట్టి అతడిని కూడా నగ్నంగా మార్చిందివీడియో కాల్ మాట్లాడిన వ్యవహారాన్ని ఆ యువకుడి ఫోన్లోని అన్ని నంబర్లకు వాట్సాప్ చేయడం తో యువకుడి వరువు పోవడంతో రెండు నెలలు ఊరు విడిచి వెళ్లాడు.

**సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త..**

ఒకసారి సైబర్ వలలో చిక్కి మోసపోయామంటే వారిని పట్టుకోవడం చాలా అరుదు. కాబట్టి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, ఆన్లైన్ నేరాలపై అవగాహన చేసుకోవాలిలాటరీ వచ్చిందని ఫోన్ వచ్చినా, మెస్సేజ్ వచ్చినా ఆశవడకుండా ఆలోచించాలివేలల్లో పెట్టుబడి పెడితే లక్షల్లో లాభాలు అనే ప్రకటనలో నమ్మవద్దు. ఉద్యోగం ఇంటి నుంచే వనిచేస్తూ డబ్బులు సంపాధించవచ్చంటూ డబ్బులు అడిగే వారిని నమ్మవద్దు. మీ ప్రమేయం లేకుండా వచ్చే ఓటీపీలను ఎవరికి చెప్పవద్దు. బ్యాంక్నుంచి మాట్లాడుతున్నామంటూ ఖాతాలను అప్ డేట్ చేస్తామని ఓటీపీలు అడిగితే చెప్పకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలిడెబిట్క్రెడిట్ కార్డుల వివరాలు గోప్యంగా ఉంచుకోవాలిమన ఫోన్లలో వ్యక్తిగత సమాచారం తెలుసుకునేందుకు సైబర్ నేరగాళ్లు నిషింగ్ లింక్స్ వంపి వెర వేస్తుంటారు. ప్రముఖ కంపెనీలు, బ్యాంక్ నుంచి వచ్చినట్లుగా లింక్లు వస్తుంటాయివాటి నట్ల అప్రమత్తంగా ఉండాలి

**అప్రమత్తతతో సైబర్ మోసాలకు చెక్..**

**ఎస్పీ అఖిల్ మహాజన్**



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని నంబర్ల నుంచి కాల్ వస్తే ఏలాంటి వ్యక్తిగత సమాచారం ఇవ్వద్దుబ్యాంక్ ఖాతాలు, ఎవరితోను పంచుకోవద్దన్నారు. సైబర్ మోసానికి గురైతే 1930 లేదా 100 నంబర్లకు సమాచారం ఇవ్వాలని, జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్లను ఉంచామన్నారు

# ప్రభుత్వానికి గీత కార్మికులను ఆదుకోవాలనే సోయి లేదా

మొదటిపేజీ తరువాయి..

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. గౌడన్నల ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న పేరును జనగామ జిల్లాకు పెడతామని ఎన్నికల్లో ఇచ్చి మాట తప్పారని మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని తాడూరు గ్రామానికి విచ్చేసిన బండి సంజయ్ కాలిపోయిన తాటి చెట్లను పరిశీలించారు. అక్కడున్న గీత కార్మికులు, స్థానికులతో మాట్లాడారు. నష్టపోయిన గౌడన్నలను పరామర్శించారు. నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడారు. ఈత చెట్ల పెంపకానికి ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమి కేటాయిస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఏమైంది? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 4 నెలలు దాటింది. ఒక్కటంటే ఒక్క గ్రామంలోనైనా భూమిని కేటాయించారా? ఈత మొక్కలు, బిందు సేద్యం, కాంపౌండ్ నిర్మాణాలపై 90 శాతం సబ్సిడీ ఇస్తానన్నారు. ఒక్కరికైనా ఇచ్చారా?. జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతామని హామీ ఇచ్చారు.?.. ఏమైంది? అధికారంలోకి వచ్చినంక అటకెక్కిస్తరు... ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా అమలు చేయలేదు. జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టడానికి నయా పైసా ఖర్చు పెట్టాల్సిన పనిలేదు. పైగా సర్వాయి పాపన్న గౌడన్నల ఆత్మగౌరవ ప్రతీక. మొగల్స్ ను గడగడలాడించి గొల్లకొండ కోటపై జెండాను రెపరెపలాడించి రాజ్యాన్ని పాలించినోడు... పార్టీలు, కులాలు, అతీతంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెడితే హర్షిస్తారు.. మరి ఆ పని ఎందుకు చేయడం లేదు? గౌడన్నలు ప్రమాదవ శాత్తు చనిపోతే పైసలివ్వడం కాదు... బతికున్నప్పుడు ఉపాధి కల్పించడం లేదు. తెల్లవారుజామున లేచి మోదు కట్టుకుని చెట్లు ఎక్కి కల్లు గీస్తుంటే... తాటి చెట్ల దగ్గర డ్రంక్ అండ్ డ్రైవ్ పెట్టి వేధిస్తే కల్లు తాగడానికి ఎవరొస్తారు? మద్యం షాపుల దగ్గర కమీషన్లు సంపుకుంటరు.. ఆరోగ్యకరమైన కల్లు తాగేటోళ్లను రాకుండా చేస్తరు... గీత కార్మికుల సంక్షేమమంటే ఇదేనా?. ఇప్పటికైనా ప్రభుత్వం గీత కార్మికులను ఆదుకోవాలి.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జి రాణి రుద్రమ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, ఉపాధ్యక్షుడు ఇటుకల రాజు, ఎస్సై సెల్ సిలివేరి



ప్రశాంత్, సీనియర్ నాయకులు గజాభింకార్ సంతోష్, కలికోట కాళీచరణ్, జిల్లా నాయకులు శీలం రాజు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ఎంపీగా ఉండి బడి తేలేదు గుడి తేలేదు



ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో: కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ బడి తేలేదు... గుడి తేలేదని ఐదు సంవత్సరాలు ఎంపిగా నియోజకవర్గం అభివృద్ధి మాట దేవుడెరుగు... ఆలయాల అభివృద్ధికోసం ఐదు రూపాయలు తేలేదన్నారు..



బిఆర్ఎస్ అభ్యర్థి బి వినోద్ కుమార్ విమర్శించారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా... ఎమ్మెల్యే గంగుల కమలాకర్... బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమారు కొత్తపల్లిలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు..ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా తీసుకోవల్సిన చర్యల పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ .తెలంగాణకు 23 నవోదయ పాఠశాలలు రావల్సి ఉంటే... పదేళ్ళ బిజెపి పాలనలో ఒకటంటే ఒక్క నవోదయ పాఠశాలకూడా రాలేదని విమర్శించారు. నవోదయ పాఠశాల ఎందుకు తీసుకురాలేదంటూఓట్లకోసం వచ్చే బండిసంజయ్ ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎంపి పదవి ఏమైన బండి కోసం తీసుకువచ్చారా... ఎమ్మెల్యేగా ఓడిపోతే... ఎంపిగా పోటీ చేసేందుకు... కరీంనగర్ ఎంపి పదవి పునరావాసమా అంటూ నిలదీశారు.. బండి సంజయ్ 5 సంవత్సరాల కాలంలో ఒక్కసారైనా జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరయ్యారా..? ప్రజా సమస్యలు పట్టించుకున్నారని నిలదీశారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత హక్కుల గురించి పార్లమెంట్ లో గళమెత్తి ప్రశ్నించే గొంతుక కావాలన్నారు.. కరీంనగర్ ఎంపిగా వినోద్ కుమార్ స్మార్ట్ సిటీ... ట్రిపుల్ ఐటి తీసుకువచ్చాడన్నారు. అయితె 2019లో ఓడిపోవడంతో ట్రిపుల్ ఐటికూడా రాకుండా పోయిందన్నారు. కరీంనగర్ఎంపీ గా వినోద్ కుమార్ గెలిస్తే ఎమ్మెల్యే తాను రాష్ట్రంలో... ఎంపిగా వినోద్ కుమార్ పార్లమెంట్ లో పోరాడి .. డబుల్ ఇంజన్ లా పనిచేసి నిధులు తీసుకువస్తామన్నారు. దీంతో కరీంనగర్ అభివృద్ధి లో పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మాజీ కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్ సీనియర్ నాయకులు బండ గోపాల్ రెడ్డి కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

# నన్ను ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు

**ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించలేదు..**
**వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కారణం ముమ్మాటికీ బీఆర్ఎస్ దే**
**బతుకమ్మ ఆర్డర్లను ఇచ్చి ఆసాములను కూలీలుగా మార్చారు**
**కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నలను ఎందుకు ఆదుకోవడం లేదు?**
**రూ.270 కోట్ల బకాయిలుంటే రూ.50 కోట్లు చెల్లించడం కంటితుడుపు చర్యే..**
**యార్న్ కొనుగోలులో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోంది**
**కొన్ని కంపెనీల వద్దే కొనాలంటూ నేతన్నలను దోపిడీ చేస్తున్నారు**
**ఈ వ్యవహారంపై విచారణ జరపాలి**
**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ డిమాండ్**
**సిరిసిల్లలో సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు**





సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) తనను ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై కుట్రలు చేస్తున్నాయని, అందులో భాగంగానే నామినేషన్ల పర్వం ప్రారంభమైనా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని ఇంతవరకు ప్రకటించలేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కారణం ముమ్మాటికీ బీఆర్ఎస్ ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొన్న బండి సంజయ్ నాటి మంత్రి కేటీఆర్ తాను ప్రతిపాదించిన కొన్ని కంపెనీల వద్దే యార్న్ కొనుగోలు చేయాలని షరతు పెట్టడంతో అధిక ధరకు యార్న్ కొనుగోలు చేసిన నేతన్నలు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. యార్న్ కొనుగోలులో అక్రమాలపై విచారణ జరపాలని సవాల్ విసిరారు. ఆదివారం సిరిసిల్ల విచ్చేసిన బండి సంజయ్ పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నుండి టౌన్ మొత్తం తిరుగుతూ శాంతినగర్ హనుమాన్ ఆలయ సమీపం వరకు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధూమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో బండి సంజయ్ తోపాటు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపీ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. రాముడంటే భక్తి ఉండాలి తప్ప... బీఆర్ఎస్, కాంగ్రెసోళ్లకు రాముడి పేరు వింటేనే భయం పట్టుకుంది. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనేటోళ్లను ఏమనాలె? వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. మహాలక్ష్మి పథకం కింద మహిళల అకౌంట్లో నెలనెలా రూ.2500లు ఎందుకు వేయడం లేదు? రూ.4 పెన్షన్, రైతు భరోసా, పేదలకు ఇండ్లు ఎందుకు ఇవ్వలేదు? బీఆర్ఎస్ పార్టీ గుడిని మింగితే కాంగ్రెస్ గుడిలో లింగాన్ని కూడా మింగే టైపు బీఆర్ఎస్ అరాచకాలపై, అవినీతి, అక్రమాలపై బీజేపీ అలుపెరగని పోరాటాలు చేస్తే కాంగ్రెస్ కు ఓటేయడం ఎంత వరకు న్యాయం ఆలోచించాలి... గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్రం ఇచ్చిన నిధులతోనే సాధ్యమైందే తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదు...ప్రజలు వాస్తవాలు గమనించి పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పేందుకు సిద్ధమైనరు. ఈ విషయం తెలిసి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీని ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారు. అందులో భాగంగానే నామినేషన్ల పర్వం ప్రారంభమైనా ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించనేలేదు... వీరెన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు. సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సంక్షోభం సమసిపోలేదు. మీరంతా ఐక్యంగా ఉంటూ సమ్మె చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి నేను లేఖ రాసిన. అనేక రూపాల్లో సర్కార్ తీరును ఎండగట్టిన. అయినా స్పందించకపోవడంతో నేతన్నకు మద్దతుగా దీక్ష చేసేందుకు సిద్దమైతే తప్ప ప్రభుత్వం దిగిరాలేదు.. రూ.270 కోట్ల బకాయిలుంటే... కంటి తుడుపు చర్యగా రూ.50 కోట్లు రిలీజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది... ఎన్నికల కోడ్ పేరుతో ఆ నిధులను కూడా ఆపేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుట్ర చేస్తున్నారు.. అదే జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు.. దీంతపాటు మిగిలిన బకాయిలన్నీ నేతన్నలకు చెల్లించాల్సిందే. సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కారణం ముమ్మాటికీ బీఆర్ఎస్సే. మాస్టర్ వీవర్స్ పేరుతో పెద్ద యజమానులకు బతుకమ్మ చీరల ఉత్పత్తి ఆర్డర్లు ఇచ్చి చిన్న యజమానులను, ఆసాములుగా కూలీలుగా మార్చిన ఘనత కేసీఆర్ దే. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల నేతన్నల సమస్యలను పరిష్కరించాలి. ప్రభుత్వం వెంటనే పాత బకాయిలన్నీ చెల్లించాలి. ఏడాది పాటు ఉపాధి కి ఇబ్బంది లేకుండా కొత్త ఆర్డర్లు ఇవ్వాలే... పాత విద్యుత్ బకాయిలను మాఫీ చేయాలే. 50 శాతం సబ్సిడీతో విద్యుత్ బిల్లులను పునరుద్దరించాలే.. కార్మికులకు ఇవ్వాల్సిన 10 శాతం యార్న్ సబ్సిడీని వెంటనే అందించాలి. గత ప్రభుత్వం రూ.370 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని కొనసాగించాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నం. వస్త్ర పరిశ్రమను కాపాడుకోవడానికి, నేతన్నలకు నేను ఎప్పుడూ అండగా ఉంటా. కేసీఆర్ మెడలు వంచి గద్దె దించిన చరిత్ర బీజేపీది. గతంలో కేసీఆర్, కేటీఆర్ జిల్లాకు వస్తుంటే బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేసి గృహ నిర్బంధానికే పరిమితం చేసేవారని, ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలుకు పంపినా వెనుకాడలే. గత ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై పోరాడి కేసీఆర్ మెడలు వంచిన. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడిన. వాస్తవాలు ఆలోచించండి. దేశం కోసం అహర్నిశలు కష్టపడుతున్న మోదీకి మద్దతివ్వండి. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని వంద శాతం పోలింగ్ జరిగేలా చూడండి. పువ్వు గుర్తుపై ఓటేసి బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కన్నుల పండుగగా రామాలయనికి శంకుస్థాపన



రుద్రంగి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతా రాముల ఆలయ శంకుస్థాపన కార్యక్రమాన్నీ వేదపండితుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.శ్రీ రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు,అంజన్న స్వాములు రామ భక్తులు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు అందరూ హాజరై రామాలయ శంకుస్థాపనలో పాల్గొన్నారు.వేద పండితులు ప్రత్యేక పూజలు చేసి రాముడి గుడికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రామాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కొమిరె శంకర్ మాట్లాడుతూ వేదపండితులచే రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.ఇంత ఎత్తు గుట్టపై బోర్ మోటార్ వేయాగానే నీళ్లు ఉవ్వెత్తున ఎగిసి పడడం సంతోషంగా ఉందని అలాగే నిర్మాణ పనులు సజావుగా కొసాగతున్నాయని అంతా శ్రీ రాముడి కృప వల్లే జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.రామాలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో,జడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, ఎర్రం గంగ నరసయ్య, గడ్డం శ్రీనివాస్,గడ్డం స్వామి, చేలకల తిరుపతి, నంద్యాడపు వెంకటేష్, దుబ్బాక గంగాధర్, ఎర్రం రాజలింగం, పడాల గణేష్ , మారంపల్లి రాజకుమార్, నారాయణరెడ్డి, తోపాటు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు,అంజన్న స్వాములు,రామ భక్తులు,గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# గంజాయి సేవింపు, రవాణా చేస్తే కఠిన చర్యలు

**ముగ్గురి అరెస్ట్, 5 కిలోల గంజాయి స్వాధీనం**
**ఎస్పీ అఖిల్ మహజన్**



వేములవాడ, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి): గంజాయి తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి, రిమాండ్ తరలించినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వికాస్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మైనర్ల ద్వారా ఒడిశా రాష్ట్రం నుండి 5 కిలోల గంజాయిని తెప్పించి జగదల్పూర్ లో కలుసుకొని ఆ గంజాయితో సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్మి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో జగధల్పూర్ నుండి ట్రావెల్స్ బస్సు ద్వారా కరీంనగర్ కి అక్కడ నుండి బస్సులో వేములవాడకు వచ్చి వేములవాడ చింతలతానా శివారుకి వస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు శనివారం రోజున సాయంత్రం 5 గంటలకి చింతల తానా శివారు ఆర్టీసీ బస్ డిపో దగ్గర లో ఆ ముగ్గురిని వేములవాడ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిని విచారించగా వికాస్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మైనర్ వ్యక్తుల ద్వారా గంజాయిని జగదల్ పూర్ కి తెప్పించి అక్కడి నుండి ముగ్గురూ కలిసి వేములవాడ వచ్చి ఇక్కడ వివిధ ప్రాంతాల్లో గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్ముతారని విచారణలో తేలిందన్నారు. వారి వద్ద నుండి 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గంజాయి నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన ఐడి పార్టీ కానిస్టేబుల్స్ సమీ, గోపాల్, శ్రీనివాస్, ఎస్ఐ అంజయ్య, సీఐ శ్రీనివాస్ లను ఎస్పీ అభినందించి, రివార్డ్ లు అందించారు. జిల్లాలో గంజాయి, మతుపదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో అక్రమ గంజాయికి సంబంధించిన 14 కేసులు నమోదు చేసి 39 మందిని అరెస్ట్ చేసి సుమారుగా ఐదు కిలోల గంజాయి స్వాధీనం చేయడం జరిగిందని అన్నారు. తరచుగా జిల్లాలో అక్రమ గంజాయి రవాణాకు పాల్పడితే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పరిధిలో గంజాయి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం మెసేజ్ యూవర్ ఎస్పీ నెంబర్ 630-392-2572 కు లేదా డయల్100 కి సమాచారం అందించి, గంజాయి, మత్తు పధార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యంమై గంజాయి రహిత జిల్లాగా మార్చాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఎస్పీ వెంట వేములవాడ ఇంచార్జ్ సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ అంజయ్య, సిబ్బంది ఉన్నారు.

# దివ్యాంగుల జంటను ఆశీర్వదించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి): దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.ఆదివారం మెట్ పల్లి మండలం లోని బండలింగాపూర్ గ్రామంలో ఇద్దరు మూగవారైనా స్వాతి క్యాతం వెంకట్ రెడ్డిల వివాహం జరగగా ఈ జంటను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందించడానికి ప్రత్యేక పథకాలు తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నట్లు ఆ పథకాలని కోరుట్ల నియోజకవర్గం లోని దివ్యాంగులందరికీ కూడా అందే విధంగా తాము కృషి చేస్తామని అన్నారు. ఈ వివాహ వేడుకల్లో వధువు వరుడు అయినటువంటి వెంకటరెడ్డి స్వాతిల స్నేహితులు 200 మంది దివ్యాంగులు హాజరు కావడం విశేషంగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీపి రెడ్డి అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచులు జంగా గంగస్వామి, రాజారెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ చిట్నేని రఘునుపరామర్శించిన మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) : నిత్య సాయి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రఘు తండ్రి చిట్నేని కిషన్ రావు ఇటీవ లస్వర్గస్తులయ్యారు ఇందులో భాగం గా ఆదివారం మెట్ పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా, ఉపాధ్య క్షులు మిర్జా ఫరూక్ అలీ బేగ్ లు డాక్టర్ రఘు ను పరామ ర్శించి ఓదార్చారు. వారి వెంట ముస్లీమ్ నాయకులున్నారు

## యుద్ధానికి సిద్ధమైన ఆటో డ్రైవర్లు



మంథని,ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)ఆటో సమస్యల సాధనకై ఈ నెల 24న ఎమ్మార్వో కు వినతి పత్రం,26న కలెక్టర్ కు వినతి పత్రం,28న శాసనసభ్యులకు వినతి పత్రం కార్యక్రమా లను విజయవంతం చేయాలని, కమాన్ పూర్ మండలం,రా మగిరి మండలం, మంథని మండలంలోని ఆటో డ్రైవర్లను, యూనియన్ నాయకులను కలిసి మాట్లాడడం జరిగింది. అలాగే ఆటో బతుకులు 100 ఎపిసోడ్ల సీరియల్ ను ఆదరిం చాలని కోరారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆటో యూనియన్ల జె ఏ సి రాష్ట్ర అధ్యక్షులు మంద రవికు మార్, రాష్ట్రఅధికార ప్రతినిధి దార మధు, ఆటో బతుకులు సీరియల్ టీం సభ్యులు హజరై మాట్లాడారు.ఈ నెల 30వ తేదీ నుండి జరుగు 17 పార్లమెంట్ స్థాయి సదస్సులను విజ యవంతం చేయాలని, మే 9న మహబూబాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మట్ట నరసయ్య, యాసిన్, రమేష్, పాలపుల్ల ప్రసాద్, దాసరి నవీన్, కట్ల సతీష్,తుంగల రాజు,తోటపల్లి సంతోష్,తుంగల శ్రీనివాస్,బు డిది విష్ణు,సలీం, ఖదీర్, బుక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.సీ.ఏ క్రికెట్ క్యాంప్ కు సెంటినరీ కాలనీ విద్యార్థులు

మంథని (రామగిరి) ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) సెంటినరీ కాలనీకి చెందిన పలు పాఠశాలల విద్యార్థులు క్రికెట్ క్యాంప్ కు ఆదివారం తరలి వెళ్ళారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియే షన్ (హెచ్.సి.ఏ) ఆద్వర్యంలో ప్రతి జిల్లాలో ఒక సమ్మర్ క్రికెట్ క్యాంప్ ఏర్పాటు చేశారు. దీని లో భాగంగా పెద్దపల్లి జిల్లాకి చెందిన క్యాంప్ ని గోదావరిఖని జీఎం కాలనీ గ్రౌండ్ లో ఏర్పాటు చేశారు. హెచ్.సి.ఏ అధ్యక్షులు అర్షనపల్లి జగన్ మోహన్ రావు, కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగమరావు ,ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు,ఆద్వర్యంలో కోచ్ కిరణ్ కుమార్ క్యాంప్ నిర్వహిస్తు న్నారు. సెంటినరీ కాలనీకి చెందిన పల్లె సాక్షిత్ రావు,వరుణ్,హర్ష వర్ధన్, విన్ను, శశాంక్, అర్జున్ రాజ్,జా గృత్, లక్ష్మిరాజ్, సాత్విక్, ఆవేజ్ బేగ్ ఈ క్యాంప్ లో శిక్షణకి వెళ్ళారు. మే 20వ తేదీ వరకు క్యాంప్ ను గోదావరి ఖనిలో నిర్వహిస్తారు.



# శ్రీ వేంకటేశ్వర స్వామి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

### శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రభుత్వ విప్ 'ఆది' నివాసంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

వేములవాడ, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వగృహంలో ఆదివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళ వాయిద్యాలు భాజ భజంత్రీల నడుమ వేద పండితులు స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వ హించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి విచ్చేసి, స్వామి వారి కళ్యాణ అనంతరం మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామి చేతులమీదుగా తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం అది శ్రీనివాస్ కుటుంబ



సభ్యులు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమని, ఆ భగవంతుడి ఆశీస్సులతో వేముల వాడ నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని దీవించారు. ఆ స్వామి వారి పేరు పైన అనేక సేవ కార్య క్రమాలు,పాఠశాలలు కట్టించి విద్యా బోధన చేస్తున్నామ న్నారు. సుమారు వెయ్యేళ్ల క్రితమే సమసమాజ స్థాపనకు శ్రీరామానుజాచార్యులు కృషి చేసి గొప్ప సాధువుగా పేరుగాంచారని అన్నారు. శ్రీ రామానుజాచార్యులు సమానత్వాన్ని ప్రబోధించిన సంఘ సంస్కర్త, తత్వవేత్త శ్రీరామానుజాచార్యులు అన్నారు. సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో చదువుకున్న పిల్లలు అనేక ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఒలంపిక్స్ లో కూడా పాల్గొని భారత దేశం తరఫున ప్రాతినిధ్యం వహించి అనేక మెడల్స్ తీసుకువచ్చారని అన్నారు. స్వామివారి కృపతో ఉచిత వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. వేముల వాడ ప్రాంతంలో ఒక గొప్ప నాయకునిగా ఆది శ్రీనివాస్ ఉన్నారని ,ఆయన ఆధ్వర్యంలో ఈ ప్రాంతం దినదిన అభివృద్ధి చెందుతూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటు న్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావుతో పాటు పెద్ద ఎత్తున భక్తులు, నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూసాలలో ముగిసిన బొడ్రాయి వేడుకలు

సుల్తానాబాద్ ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పూసాలలో నాలుగు రోజులుగా జరిగిన భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి,పో చమ్మ తల్లి వేడుకలు ఆదివారం బైండ్ల వారు బొడ్రాయి ముందు పెద్దపట్నం వేసి గొర్రె పొట్టేలు గావు పట్టి అందరి సమక్షంలో వేడుకలు ముగించడం జరిగింది, అనంతరం పలువురు మాట్లాడుతూ గత ముప్పై సంవ త్సరాల క్రితం చేసిన గ్రామ దేవత బొడ్రాయి ఇప్పుడు చేసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు,గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు,ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి గుర్రాల మల్లేశం,కోట రంగారెడ్డి పురం ప్రేమ్చందర్రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, వలస నీలయ్య, పద్నాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, చిలుక సతీష్ ,పురం రమణ, అలుగు వెల్లి తిరుపతిరెడ్డి, కొయ్యడ రమేష్, చొప్పరి సుమన్, వేగోళం శంకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, కంకణాల ఆశాలు, ఆగండ్ల శంకర్,మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం మాజీ చైర్మన్ ఉస్తం రవి కంకణాల తిరుపతి, మత్స్యశాఖ సంఘం డైరెక్టర్ కంకణాల సతీష్, పురం హరికిషన్, మత్స్యశాఖ సంఘం డైరెక్టర్ ఉస్తెం లక్ష్మీనారాయణ, బుర్ర సురేష్ గుర్రాల కిరణ్, మాజీ సర్పంచ్ లంక శంకర్ కలువల శ్రీను,



తమ్మన వేణి సతీష్, మల్లారెడ్డి, గడ్డం అంజి బుర్ర సునీల్, వడాల శేఖర్, పూసాల సాంబమూర్తి, మహిళలు గ్రామస్తులు పెద్ద ప్రజా ప్రతినిధులు యువతీ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను రాయితీపై ప్రచారం చేయండి

### రామగుండం కమిషనర్ శ్రీకాంత్

గోదావరిఖని, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను పై 5 శాతం రాయితీ పొందడా నికి ఏప్రిల్ 30 తో గడువు ముగిసిపోనున్నందున ముని సిపల్ సిబ్బంది విస్తృత ప్రచారం కల్పించాలని రామగుండం నగర పాలక సంస్థ సి హెచ్ శ్రీకాంత్ కోరారు. శనివారం మునిసిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల సిబ్బంది ఈ ప్రచారంలో భాగస్వాములు కావాలని అన్నారు. సొంత ఇల్లు ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఇంకు డుగుంత నిర్మించుకోవాలని సూచించారు. సమస్యలపై ఫిర్యాదు చేయడానికి కార్యాలయానికి విచ్చేసే ప్రజలతో వినయంగా మాట్లాడి వారి ఇబ్బందులు తీర్చడానికి చొరవ చూపాలని ఆదేశించారు. నగర పాలక సంస్థ



గౌరవ ప్రతిష్టలు పెరిగేలా సిబ్బంది నడుచుకోవాలని అన్నారు. సమయ పాలన పాటిస్తూ కార్యాలయ పనివే ళల్లో అందుబాటులో ఉండాలని,ఎన్నికల విధులు నిర్వ హించడానికి ఏ సమయంలో నైనా సిద్ధంగా ఉండాలని,కార్యాలయ ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉంచడానికి సహకరించాలని కోరారు. ఈ సమావే శంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ చిన్నారావు, ఇ ఇ సుచరణ్, ఎ సి పి శ్రీనివాస రావు పాల్గొన్నారు.



## పుస్తె మట్టెలు వితరణ చేసిన ఎంపీపీ జనగామ శరత్ రావు

ముస్తాబాద్ ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో పోతిరెడ్డి నారాయణ బాలలక్ష్మి దంపతుల ప్రథమ పుత్రిక నీరజ వివాహానికి పుస్తె మట్టెలు వితరణ చేసిన ఎంపీపీ జనగామ శరత్ రావు. తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సమితి వారు 5116 రూపాయలు మరియు ముస్తాబాద్ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు నవాజ్ జన్మదినం సందర్భంగా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఇట్టి పుస్తె మట్టెలను మరియు డబ్బులను స్థానిక ఎంపీటీసీ పడిగే సవిత ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి కొప్పు లక్ష్మణ్ యువజన నాయకులు పడిగే లక్ష్మీనరసింహ మరియు పోతిరెడ్డి సాయిలు,గురుగుల మల్లేష్ లు వధువు కుటుంబ సభ్యులకు అందించారు.ఇట్టి సహాయానికి వధువు కుటుంబ సభ్యులు ఎంపీపీ జనగామ శరత్ రావుకు, తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సమితి వారికి మరియు బీఆర్ఎస్ యువజన నాయకులు ఎండి నవాజ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేవునితో సంబంధం కలిగి ఉండాలి

### డాక్టర్ జాన్ పాల్

మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : క్రైస్తవులు బైబిల్ చదువు తూ ప్రార్థనలు చేస్తూ దేవునితో దగ్గరి సంబంధం కలిగి ఉండాలని విశాఖపట్నం నుండి వచ్చిన దైవజనులు డాక్టర్ జాన్ పాల్ అన్నారు. ఆదివారం సీయోను ప్రార్థన మందిరంలో జరిగిన మూడు రోజుల వార్షిక సభల్లో పాల్గొని వాక్యోపదేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి కోసం ఎల్లప్పుడూ ప్రార్థనలు చేస్తూ ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ వల్లూరి ప్రభాకర్, మహేష్, అజ్మీర దయ రాజు, మంథని మార్కు, కలువల సామెల్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే




రమేష్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వొడితల ప్రణవ్

జమ్మికుంట,ఏప్రిల్21( ప్రజా జ్యోతి): హుజరాబాద్ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహా లకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హాజరై సింగాపూర్, జమ్మి కుంట ,తనుగుల, గ్రామలలో నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో వొడితల ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.





## అదనపు కలెక్టర్ ఆదేశాలను భేఖాతారు చేస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) సిరిసిల్ల పట్టణంలో మహావీర్ జయంతి సందర్భంగా మాంసం మార్కెట్ లో దగ్గర ఉండి చోద్యం చూస్తున్న శానిటరి ఇన్స్పెక్టర్ సత్య నారాయణ, మున్సిపల్ సిబ్బంది. జైన మత ప్రచారకుడు మహావీర్ జయంతి సందర్భంగా మాంసం విక్రయాలు నిలిపి వేయాలని ఓ ప్రకటన ద్వారా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశాలు జారీ చేసిన పట్టించుకోని సంబంధిత అధికారులు, మాంసం విక్రయదారులు. అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




## అమెరికా రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ వాసి మృతి

జమ్మికుంట, ఏప్రిల్21( ప్రజా జ్యోతి): అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో హుజురాబాద్ కు చెందిన ముక్క నివేష్ (20) ఆదివారం మృతి చెందాడు. మృతుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ నవీన్– స్వాతిల పెద్ద కుమారుడు. వివరాల్లోకి వెళితే ముక్క నివేశ్ గత సంవత్సరం జనవరిలో ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ చదువు నిమిత్తం అమెరికాలో ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ లో జాయిన్ అయ్యాడు.ప్రస్తుతం నివేశ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలకు వెళ్లి తిరిగి కారులో వస్తుండగా వెనుక నుంచి వచ్చిన కారు బలంగా ఢీ కొనడంతో నివేష్ తో పాటుగా తన సహచర విద్యార్థి గౌతమ్ సైతం మృతి చెందినట్లు నివేష్ తల్లిదండ్రులు నవీన్, స్వాతి లు తెలిపారు. కాగా సంఘటన పై అరిజోనా పోలీసులు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ-సెస్ డైరెక్టర్

ముస్తాబాద్ ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కొమ్మేట రాజమల్లు సోదరుడు శ్రీనివాస్ వివాహం కొత్తపల్లి గ్రామంలో జరుగగా ఇట్టి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ జనగామ శరత్ రావు,సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు,మాజీ ఏఎంసి చైర్మన్ బత్తుల అంజయ్య,బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి,వెంకన్న గౌడ్,సోషల్ మీడియా వారియర్ పరిదిపేట వెంకటేష్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



### గ్రామ పంచాయతి కార్మికులకు
# పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్**





జమ్మికుంట,ఏప్రిల్21( ప్రజా జ్యోతి): కరీంనగర్ జిల్లా గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం ముకుందలాలు మిశ్రమంలో సమావేశ ముఖ్య అతిథి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ హాజరైయ్యారు..ఈ సందర్భంగా ఎడ్ల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పంచాయతీ కార్మికుల బ్రతుకులు మాత్రం మారడం లేదు.జిల్లాలో వివిధ గ్రామపంచాయతీలలో రెండు నెలల నుండి 10 నెలల వరకు ఒక్కో గ్రామపంచాయతీలో జీతాలు బకాయి ఉన్నాయని అన్నారు. గ్రామ పంచాయతి కార్మికుల కుటుంబాలు పోషించుకోవడం దుర్భర పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే జిల్లా కలెక్టర్ గారు స్పందించి పెండింగ్ జీతాలను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలనీ కోరారు. కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు అరికట్టాలని, జీవో నెంబర్ 51 ప్రకారం 9500 వేతనలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇప్పటికీ కొన్ని గ్రామపంచాయతీలలో కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తూ శ్రమదోపిడి గురి చేస్తున్నారని,కార్మికులకు ఇవ్వవలసిన కనీస భద్రత పరికరాలు,చేతులకు గ్లౌజులు, కాళ్ళకి బూట్లు, రెండు జతల బట్టలు, సబ్బులు, కొబ్బరి నూనె, తదితర పరికరాలు ఇవ్వాలని జీవోలు వచ్చినప్పటికీ వాటిని అమలు చేయడంలో మండల స్థాయి అధికారులు ,స్పెషల్ ఆఫీసర్ లు వైఫల్యం చెందారని, ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పీఎఫ్ ఈఎస్ఐ, సదుపాయాలు కల్పించాలని, డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్, ఉపాధ్యక్షులు కాశిపాక శంకర్ , జిల్లా కోశాధికారి ఎండీగా రవీందర్రావు, కమిటీ సభ్యులు కండే సదయ్య, వద్లూరి లక్ష్మీనారాయణ, మహంకాళి కొమురయ్య, సారయ్య,మైసని లక్ష్మి,మధు, శనిగర కొమురయ్య, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై కళ ప్రదర్శనలు



సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళాబృందం చే ఓటు హక్కు వినియోగం పై కళ ప్రదర్శన రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఆదివారం సిరిసిల్ల పట్టణం లోని విద్యానగర్, గీతానగర్ చౌరస్థలో లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు.ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు.తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని ఆట పాటల ద్వారా కళ ప్రదర్శనను ఇచ్చి ప్రజలలో ఓటు హక్కు పై ప్రజలకు అవగాహనను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎడమల శ్రీదర్ రెడ్డి,ఉపాధ్యక్షులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతదుపుల గణేష్, గుగ్గిళ్ల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న పేదల పెన్నిధి టీ జీవన్ రెడ్డి

**సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి) : పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తాటిపర్తి జీవన్ రెడ్డి నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నందున కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి నామినేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆదివారం పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు, కొమిరెడ్డి కరం ల నేతృత్వంలో నాయకులందరూ వీర సైనికుల్లాగా కదిలి వచ్చి నామినేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన చరిత్ర జీవన్ రెడ్డిది అని కొనియాడారు. ఈ నామినేషన్ కు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## రైస్ మిల్లు ఆకస్మిక తనిఖీ

కొడిమ్యాల,ఏప్రిల్ 21,(ప్రజాజ్యోతి): మండలంలోని నమిలికొండ గ్రామంలో శ్రీమన్నారాయణ రైస్ మిల్లును ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మిల్లర్లు ఎవరూ రైతులను ఇబ్బంది పెట్టొద్దని,వెంటనే అన్ లోడ్ చేస్తూ రైతులకు సహకరించాలన్నారు.లేనియెడల చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కిమ్స్ ఫుడ్ సైన్స్ విద్యార్థుల క్షేత్ర సందర్శన






కరీంనగర్, ఎప్రిల్ 21, (ప్రజాజ్యోతి): కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల బీఎస్సి, ఎమెస్సి ఫుడ్ సైన్స్ విద్యార్థులు శనివారం రోజున హైదరాబాద్ లోని జిందాతిలిస్మాత్ మరియు పార్లే–జి బిస్కెట్ పరిశ్రమలను సందర్శించారని కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ పెరియాల సాకేత్ రామారావు తెలిపారు. ఈ సందర్శనలో విద్యార్థులు మొక్కల నుండి తీసిన వివిధ పదార్థాల ధ్వారా జిందాతిలిస్మాత్ తయారీ, పార్లే కంపెనీ తయారీ చేస్తున్న వివిధ రకాల బిస్కెట్ ల తయారీని, నాణ్యత గురించి ప్రత్యక్షంగా నేర్చుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్బంగా కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ పెరియాల సాకేత్ రామారావు మాట్లాడుతూ ఫుడ్ సైన్స్, ట్రిషన్ విద్యార్థులకు పరిశ్రమణలను, పరిశోధన కేంద్రాలను సంధర్శింప చేస్తూ, ప్రయోగాత్మక విద్య ను అందిస్తూ విద్యార్థులకు ఉద్యోగాలు అందించటమే కిమ్స్ విద్యా సంస్థల ధ్యేయం అని అన్నారు. ఈ సందర్బంగా కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ అర్జున్ రావు ఇంటర్న్షిప్స్, సందర్శనలు ఉద్యోగాల దృష్ట్యా కిమ్స్ కళాశాల కి ఫుడ్ సైన్స్ కి సంబంధించిన అన్ని పరిశ్రమలతో పరిచయాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్శన లో విభాగాధిపతి ఎన్ మహేష్ , అధ్యాపకులు అంజలి,మహేశ్వరి,ప్రణయ, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీలు నిలబెట్టుకొని బీజేపీని గద్దె దించాలి

**రాముడు ఫోటోలతో బీజేపీ రాజకీయం**
**కేంద్ర నిధులతో బండి సంజయ్ ఏమిచేశాడో ప్రజలకు చెప్పాలి**
**ఎంపీగా పొన్నం ప్రభాకర్ కరీంనగర్ కు ఎన్నో తెచ్చారు**
**పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా పాతాలి**
**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



వేములవాడ, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి): హామీలు నిలబెట్టుకొని బీజేపీని గద్దె దించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ పాలనలో టాక్స్ లను తగ్గిస్తామన్నారని, దొడ్డి దారి సెస్ ల భారాన్ని మోపారన్నారు. పట్టణ ఉపాధి హామీ అని, గ్రామీన ఉపాధి పని దినాలు తగ్గించారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారని, కనీస మద్దతు ధర కరువైందన్నారు. రైతులకు పింఛన్ ఇస్తామన్నారని, అన్నదాతలను అప్పుల్లో ముంచుతున్నారన్నారు. జాతి గౌరవాన్ని పెంచుతామన్నారని, జాతి సంపదను అమ్మేస్తున్నారన్నారు. అవినీతి అంతం అన్నారని, చట్టబద్ధం చేసి దోచేస్తున్నారన్నారు. ఎగవేత దారులకు ముకుతాడని, 15 లక్షల కోట్ల మాఫి అన్నారన్నారు. ప్రజాస్వామ్యం అన్నారని, ప్రభుత్వాలను కూలుస్తున్నారన్నారు.డైనమిక్ పాలన అన్నారని, డిక్టేటర్ షిప్ ను దేశంపై రుద్దారన్నారు. టీమిండియా అన్నారని, రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ అన్నారని, ప్రజల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. వికసిత్ భారత్ అంటున్నారని, విద్వేశాలు రెచ్చగొట్టి ఓట్లు రాల్చుకుంటున్నారన్నారు. ఓట్ల కోసం భక్తి కోసం రాముడి పేరు వాడుకుంటున్నామంటున్న బండి సంజయ్ వీటికి సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ ఎన్నికల ప్రచారంలో రాముడి ఫోటో లతో ఎందుకు ప్రచారం చేస్తున్నారన్నారు. మోడీ ఫోటోలు కాకుండా రాముడి ఫోటోలతో ఎందుకు ఓట్లు అడుగుతున్నారన్నారు. అసలు అయోధ్యలో రామాలయం పూర్తి కాకముందే ఇంటింటికీ అక్షింతలు పంచుతూ రాజకీయం చేసింది వాస్తవం కాదా అన్నారు. కనీసం రాముడి విగ్రహ ప్రతిష్ట జరగకముందే ఎక్కడైనా అక్షింతలు పంపిస్తారా అన్నారు. శ్రీరామ నవమి నాడు కళ్యాణం కూడా జరగక ముందే అక్షింతలు పేరుతో , మతం పేరుతో రాజకీయం చేసింది వాస్తవం కాదా అన్నారు. శ్రీరామ నవమి నాడు మేము రామాలయాలకు వెళ్లలేదా అని, మేము పూజలు చేయలేదా అని, మీరు ఒక్కరూ గుడిలోకి వెళ్తేనే మీరు హిందువులు అవుతారా అన్నారు. రాముడి ఫోటో పెట్టి ఓట్లు అడగడం బంద్ చెయ్ బండి సంజయ్ అన్నారు. నువ్వు ఈ 5 సంవత్సరాల్లో ఎంపిగా ఉండి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి ఏం చేశావో ఒక్క మంచి పని చెప్పాలన్నారు. గతంలో ఎంపిగా పొన్నం ప్రభాకర్ గారు చేసిన అభివృద్ధి తప్ప మీరు ఏ ఒక్క పని చేసిన మేము చర్చకు సిద్ధం అన్నారు. పొన్నం ప్రభాకర్ ఎంపిగా ఉండి కేంద్ర నిధుల నుండి తెచ్చిన 5 మంచి పనులు చెబుతా అన్నారు. ఎంపీగా పొన్నం ప్రభాకర్ పాస్ పోర్ట్ ఆఫీస్ తెచ్చారని,తిరుపతికి రైలు తెచ్చారన్నారు. మోడల్ స్కూల్స్ తెచ్చారని, కేంద్రీయ విద్యాలయం తెచ్చారన్నారు.150 పడకల మాతా శిశు సంరక్షణ హాస్పిటల్ తెచ్చారన్నారు.ఎఫ్ఎం రెడీయో తెచ్చారని, ఎలగంధుల టూరిజం తెచ్చారన్నారు. నేషనల్ హైవే తెచ్చారన్నారు. ఎంపిగా పొన్నం ప్రభాకర్ చేసినవి ఇలా చెప్పుకోవడానికి చాల ఉన్నాయన్నారు. బండి సంజయ్ నువ్వు కేంద్ర నిధుల నుండి ఒక్క మంచి పని అయినా చేశావా కరీంనగర్ ప్రజలకు చెప్పాలన్నారు. రైతులకు నల్ల చట్టాలు తెచ్చి డిల్లి విధుల్లో నిరసనలతో వందలాది మంది ప్రాణాలను పొట్టన పెట్టుకుంటారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అంటిరి చేశారా అన్నారు. రైతులకు పెన్షన్ ఇస్తామని గత ఎన్నికల్లో హామీ ఇస్తిరి ఒక్క పెన్షన్ అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. మా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన 22 పంటలకు ఇచ్చిన గిట్టుబాటు తప్ప తరువాత మీరు ఒక్క పంటకైన గిట్టుబాటు ధర చేశారా అన్నారు. వస్త్ర పరిశ్రమ మీద జీఎస్టీ పెడితిరి, చేనేత కార్మికుల పొట్టకొడితిరి అన్నారు. సిరిసిల్లకి రావల్సిన టెక్స్ టైల్ పార్క్ వరంగల్ కి తరలిస్తుంటే ఆపలేని దద్దమ్మ అన్నారు. బండి సంజయ్ ముందు నిన్ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి ఉన్న ఫలంగా ఎందుకు తొలగించారో చెప్పాలన్నారు. నల్లధనం తెస్తామన్నారని, నల్ల చట్టాలు తెచ్చారన్నారు. నిరుద్యోగ నిర్మూలన అన్నారని, ఇంటికో నిరుద్యోగిని తయారు చేసారన్నారు. పన్నులు తగ్గిస్తామన్నారని, పనులు లేకుండా చేసారన్నారు. ధరలు తగ్గిస్తామన్నారని, ప్రజల కొనుగోలు శక్తిని తగ్గించారన్నారు.రూపాయి పతనాన్ని అరికడతామని, మరింత క్షీణించిన కరెన్సీ అన్నారు. టాక్స్ లను తగ్గిస్తామన్నారని, దొడ్డి దారి సెస్ ల భారాన్ని మోపారన్నారు. పట్టణ ఉపాధి హామీ అని, గ్రామీన ఉపాధి పని దినాలు తగ్గించారన్నారు.రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నామని, కనీస మద్దతు ధర కరువు అన్నారు. రైతులకు పింఛన్ ఇస్తామని, అన్నదాతలను అప్పుల్లో ముంచుతున్నారన్నారు. జాతి గౌరవాన్ని పెంచుతామన్నారని, జాతి సంపదను అమ్మేస్తున్నారన్నారు. అవినీతి అంతం అన్నారని, చట్టబద్ధం చేసి దోచేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యం అన్నారు. ప్రభుత్వాలను కూలుస్తున్నారన్నారు. డైనమిక్ పాలన అన్నారని, డిక్టేటర్ షిప్ ను దేశంపై రుద్దారన్నారు. టీమిండియా అన్నారని, రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ అన్నారని, ప్రజల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. వికసిత్ భారత్ అంటున్నారని, విద్వేశాలు రెచ్చగొట్టి ఓట్లు రాల్చుకుంటున్నారన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి ) : నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా టీ జీవన్ రెడ్డి నామినేషన్ వేస్తున్నందున సోమవారం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ కు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ అలీ టి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు న్యాయవాది చర్లపల్లి ఆనంద్ గౌడ్, తాయర్ బీన్ అహమ్మద్, పి సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ సేవాదళ్ పార్లమెంటరీ ఇంచార్జి గద్దె నరహరిలు అన్ని విధాలుగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా వచ్చే నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు.

## మృతుడి కుటుంబంకు మై వేములవాడ ట్రస్ట్ ఆర్థికసాయం

వేములవాడ, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి): గల్ఫ్ మృతుడి కుటుంబానికి మై వేములవాడ ట్రస్ట్ చేయూత అందించింది. వేములవాడ పట్టణంలోని బాలానగర్ కు చెందిన దురుశెట్టి కొండయ్య గత 19ఏళ్లుగా ఉపాధి నిమిత్తం దుబాయిలో కార్మికునిగా విధులు నిర్వహిస్తూ 22 రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అక్కడి స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆసుపత్రిలో వైద్య ఖర్చులు దాదాపు రూ.35 లక్షలు కాగా ఆయన విధులు నిర్వహిస్తున్న సదరు కంపెనీ ఏమీ సాయం చేయలేదని, అక్కడున్న ప్రవాసభారతీయుల గల్ఫ్ జెఏసి, సంక్షేమ సంఘాల సహకారంతో వైద్య ఖర్చులు ఆసుపత్రి యాజమాన్యానికి చెల్లించి మృతదేహాన్ని వేములవాడ పట్టణానికి తరలించే ప్రయత్నంలో ఉన్నట్లు మృతిని సహచరులు సమాచారం అందిందని, దుబాయిలో తీవ్ర వర్షాలు పడడం, ఫ్లయిట్స్ ఆగి పోవడం వల్ల ఇంత వరకు మృతదేహం ఇంటికి చేరలేదని మృతుని భార్య పుష్పలత తెలిపారు. మృతునికి ముగ్గురు ఆడపిల్లల సంతానం కాగా వారిలో ఇద్దరు వివాహితులు, మౌనిక (27) తల్లి పుష్పలతతో ఇంట్లోనే ఉంటోంది. ఆయన రాక కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఇటీవలే బ్రెయిన్ స్ట్రోకుతో తుదిశ్వాస విడిచారన్న దుర్వార్త తెలిసిందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు మృతుని భార్య పుష్పాలత తమ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆర్థికంగా ఆదుకోవాలని కోరడంతో ట్రస్టు ఇతర గ్రూపులలో పోస్టు చేయడంతో దాతలు స్పందించి 8వేల వరకు విరాళాలు అందించడంతో ట్రస్టు ద్వారా కొంత కలిపి 10వేల రూపాయల చెక్కు మృతిని భార్యకు అందజేశారు. మృతుని కూతురు మౌనిక మాట్లాడుతూ మాది నిరుపేద కుటుంబం అని, ట్రస్టు ద్వారా 10వేలు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇంకా ఎవరైనా దాతలు ఆదుకోవాలని అన్నారు. ట్రస్టు సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్ మాట్లాడుతూ మృతుని కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం అని, ఇంకా ఎవరైనా దాతలు స్పందించి సాయం అందించేవారు ట్రస్టు ఫొన్ పే/గూగుల్ పే నెంబర్. 89855 88060కు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పొలాస రాజేందర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్న హనుమాన్ జయంతికి కట్టుదిట్టమైన భద్రత

**అదనపు ఎస్పీ వినోద్ కుమార్**

మల్యాల, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని ఆదివారం జేఎన్టీ కాలేజీలో ఏర్పాటుచేసిన సెమినార్లో సమావేశం నిర్వహించిన జిల్లా అదనపు ఎస్పీ వినోద్ కుమార్ తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని,ఏలాంటి నేరాలకు తావులేకుండా,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు.ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని, స్వాములతో భక్తులతో స్నేహపూర్వకంగా ఉండాలని అన్నారు.బందోబస్తు ను సెక్టారులుగా విభజించడం జరిగింది అని తెలిపారు. అనంతరం ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్,సి.ఐ లు నీలం రవి,రామ్ నరసింహారెడ్డి,ఆర్ఐ వేణు, ఎస్సైలు అబ్దుల్ రహీం,సందీప్,రామకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎండ దెబ్బ కు 2 టన్నుల చేపలు మృతి

**సుమారు 3లక్షల వరకు నష్టం**
**ప్రభుత్వమే ఆదుకోవాలంటున్న మత్స్యకారులు**

జమ్మికుంట, ఏప్రిల్21( ప్రజా జ్యోతి): ఎండ తీవ్రతతో మనుషులే కాదు.. నీటిలోని చేపల ప్రాణాలు పోతున్నాయి. ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలోని చెరువులో పెద్ద ఎత్తున చేపలు మృతి చెందాయి. చెరువులో నీటి మట్టం తగ్గడం, పెరిగిన ఉష్ణోగ్రతతో నీరు వేడెక్కి రెండు టన్నులకుపైగా చేపలు మృతి చెందినట్లు టేకుర్తి మత్స్యకారుల అధ్యక్షుడు రుద్రవేని సురేష్ తెలిపారు... సుమారు రూ. 3 లక్షల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీగా చేపలు చనిపోవడంతో ఆప్రాంతమంతా దుర్వాసన మొదలైందని అన్నారు.. చెరువులో నీరు ఎండకు ఆవిరైపోతుండగా ఉన్న నీరుని కొంతమంది రైతులు పంట పొలాలు ఎండిపోతున్నాయని నీటిని ఉపయోగించడం ద్వారా పూర్తిగా అడుగంటిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. ఎలాగైనా తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు...ఈ కార్యక్రమంలో రుద్రవేని సురేష్, యామ రాజనర్సు,యామ శ్రీనివాస్, నూనె రవి తదితరులు పాల్గొన్నారు.

